

# ప్రజాజ్యోతి
## భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 13 | మే | 2024 | పేజీలు : 4


## ఓటు హక్కు భారం కాదు.. బాధ్యత

### ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా



*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 12, ప్రజాజ్యోతి:*

పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని, ఓటు హక్కు భారం కాదు, బాధ్యత అని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం భారత పౌరులకు కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధమని చెప్పారు. సమర్ధవంతమైన నాయకుడిని ఎన్నుకునే అకాశం ఓటు హక్కు ద్వారా మాత్రమే ఉంటుందని తెలిపారు. జిల్లాలో 100% ఓటింగ్ జరిగేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, నీడ, ఫ్యాన్‌లు తదితర సౌకర్యాలు అన్ని కల్పించామని తెలిపారు. జిల్లాలో రేపు ఉదయం 7 గంటల నుంచి 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో పార్లమెంటు ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో తెలిపారు.

- గత 2 పర్యాయాలు అధికార పార్టీకే పట్టం...!
- ఈసారి అదే పునరావృతం కానుందా..?
- కొత్త సంప్రదాయానికి శ్రీకారం చూడతారా...?
- త్రిముఖ పోటీ ఉండనుందా..!
- 6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలే..!
- ఒక్క బీఆర్ఎస్ ఎమ్మెల్యే సైతం కాంగ్రెస్ లో చేరిక
- 6 నియోజకవర్గాల్లో భారీ మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- 14,24,385 మంది ఓటర్లు
- నేడే పోలింగ్



# మహబూబాబాద్
# ఓటరన్న ఎటువైపో...!





*ఇల్లందు, మే 12, ప్రజాజ్యోతి:*

నేడు జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ ఓటర్లు ఎవరివైపు మొగ్గు చూపుతారో అనే ఉత్కంఠ నెలకొంది. గత మూడు పర్యాయాలలో మహబూబాబాద్ ఓటర్లు రాష్ట్రంలో అధికార పార్టీ వైపే నిలిచారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయం సాధించారు. 2014లో ప్రస్తుత బిఆర్ఎస్ అభ్యర్థిగా అజ్మీరా సీతారాం నాయక్ గెలుపొందారు. 2018లో మరల ప్రస్తుత బిఆర్ఎస్ అభ్యర్థిగా మాలోత్ కవితను ఆదరించారు. కానీ 3 పర్యాయాలు విజయం సాధించిన వారిలో ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ మాత్రమే పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో అనేకమార్లు పర్యటించిన దాఖలాలు ఉన్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. కానీ రెండు పర్యాయాలు బిఆర్ఎస్ అభ్యర్థులుగా విజయం సాధించిన అజ్మీర సీతారాం నాయక్, మాలోత్ కవితలు ఏదో మొక్కుబడిగా వెళ్ళమీద లెక్కపెట్టే విధంగా మాత్రమే పర్యటనలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. కాగా బలరాం నాయక్ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో ఎంతో అభివృద్ధికి సహకరించారనే పేరు ఉందని జోరుగా ప్రచారం జరుగుతుంది. గత మూడు పర్యాయాలుగా మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని

మిగతా 2 లో..

## పోలీసులతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

### మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు..
### ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
### జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్..



*కొత్తగూడెం క్రైమ్, మే 12, ప్రజాజ్యోతి:*

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ వెల్లడించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 2500 మంది పోలీసులతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 971 పోలింగ్ కేంద్రాలలో జరగబోయే ఓటింగ్లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదని, ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ ను ఖచ్చితంగా అమలయ్యే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలియజేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా

మిగతా 2 లో..

## పోలింగ్‌కు సర్వం సిద్ధం

### పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది..
### ఎన్నికల సామాగ్రి, పంపిణీ కేంద్రం సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా...



2 లో

# మహబూబాబాద్ ఓటరన్న ఎటువైపో..!

(మొదటి పేజీ తరువాయి)
ఓటర్లు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వైపే నిలవడం జరిగింది. 2024 ఎన్నికల్లో అదే కొనసాగుతుందా లేక మహబూబాబాద్ ఓటర్లు కొత్త సాంప్రదాయానికి శ్రీకారం చూడతారా అనేది తెలియాల్సి ఉంది. అంతేకాకుండా మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో గతంలో ఇదే స్థానం నుండి ఎంపీగా గెలిచిన వారే మరో మారు పోటీ పడుతుండడంతో ప్రజలు ఎటువైపు మొగ్గు చూపాలో ఇప్పటికే నిర్ణయం తీసుకొని ఓట్ల రూపంలో వారి సమాధానం చెప్పేందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని మహబూబాబాద్, ఇల్లందు, ములుగు, నర్సంపేట, డోర్నకల్, పినపాక, భద్రాచలం నియోజకవర్గాలు ఉండగా 2023 ఎన్నికల్లో ఒక్క భద్రాచలం మినహా మిగిలిన 6 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాదించారు. అంతే కాకుండా ఒక్కో అభ్యర్థి భారీ మెజార్టీతో గెలవడం జరిగింది. ఇక మిగిలిన భద్రాచలం నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన తెల్లం వెంకట్రావు పార్లమెంట్ ఎన్నికల హడావిడి ప్రారంభం కాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దింతో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలు ప్రస్తుత అధికార కాంగ్రెస్ వైపే ఉండడం విశేషం. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మూడు ప్రధాన పార్టీలు వారి అభ్యర్థుల గెలుపు కోసం అగ్ర నేతలు హాజరై ముమ్మర ప్రచారం నిర్వహించారు. మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 14, 24, 385 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారు. కాగా ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన వల్ల తమ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుస్తారని పార్టీ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తుండగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రస్తుత ప్రభుత్వ పని తీరే తమ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపిస్తాయని బిఆర్ఎస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. దేశంలో మోదీ ప్రజారంజాక పాలనతో బిజేపీ అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపు ఖాయమని ఆ పార్టీ బలంగా వాదిస్తున్నారు. కానీ ఓటర్ మాత్రం ఎటువైపు నిలిచి ఎవరిని గద్దెనెక్కిస్తారో అనేది నేడు జరిగే పోలింగ్ లో ఓ అంచనాకు వచ్చే అవకాశం ఉంది. మహబూబాబాద్ ఓటర్లు ఎవరి పక్షాన నిలిచారు అని తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చేయాల్సిందే.

## పోలీసులతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)
ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ, సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదని,ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.కావున ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పోలింగ్ ప్రక్రియకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పోలింగ్‌కు సర్వం సిద్ధం

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 12, ప్రజాజ్యోతి:*

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదివారంపరిశీలించారు. కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించి 253 పోలింగ్ కేంద్రాలకు గాను శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలోని 253 పోలింగ్ కేంద్రాలకు గాను 1212 మంది ఎన్నికల సిబ్బందిని కేటాయించామని, దానిలో పిఓలు 303, ఏపీవోలు 303 మరియు ఓపిఓలు 606 మందిని ఎన్నికల విధులు నిర్వహించుటకు గాను కేటాయించామని తెలిపారు. సామాగ్రి మరియు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేర్చుటకు గాను 49 బస్సులను అందుబాటులో ఉంచామని, అదనంగా 3 బస్సులను అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ చేపట్టామని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో సిబ్బందికి అన్ని సదుపాయాలు కల్పించామని ఆమె తెలిపారు. త్రాగునీరు,వైద్య శిబిరం,అల్పాహారం, భోజన వసతి షామీయానాలు ఇతర వస్తువులు ఏర్పాటు చేయగా,పిఓలు ఏపీవోలు ఓపిఓలతో కూడిన బృందాలని హాజరయ్యారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పక్కగా అందించాలని, చెక్ లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది సరిచూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్దకు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలాగా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన మా దృష్టికి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, చుంచుపల్లి డిప్యూటీ తాసిల్దార్, మరియు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## మహిళలు, దివ్యాంగులకు ఆదర్శ పోలింగ్ కేంద్రాలు

### పోలింగ్ శాతం పెంచేందుకు ఈసీ కార్యాచరణ

### స్వాగత తోరణాలు.. ప్రత్యేక అలంకరణలు


*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే 12, ప్రజాజ్యోతి:*




'ఓటర్ల చైతన్యం - ఎన్నికల్లో భాగస్వామ్యం' కార్యక్రమంలో భాగంగా పోలింగ్ శాతాన్ని గణనీయంగా పెంచేందుకు, ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా మహిళలకు, దివ్యాంగులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిలో వారికి అన్ని సౌకర్యాలూ కల్పించింది. పోలింగ్ కేంద్రాలను కూడా ప్రత్యేకంగా అలంకరించింది. పోలింగ్ స్టేషన్ల ముందు భాగాన అరటి మొక్కలతో స్వాగత తోరణాలను ఏర్పాటుచేసింది. శామియానాలు, క్లాత్ కర్టెన్లు, పచ్చని తివాచీలతో సుందరంగా తీర్చిదిద్దింది. పోలింగ్ కేంద్రాల లోపలి భాగాలను కూడా ఆహ్లాదంగా రూపుదిద్దింది. ఇవన్నీ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.

## భద్రాద్రి జిల్లాలో 1,105 కేంద్రాల్లో..

*భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మే 12, ప్రజాజ్యోతి:*




భద్రాద్రి జిల్లాలో సోమవారం జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు కలెక్టర్ ప్రియాంక అన్ని ఏర్పాట్లూ పూర్తిచేశారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 1,105 పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది ఇప్పటికే చేరుకున్నారు. జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో మెటీరియల్ పంపిణీ కేంద్రాల నుంచి పోలీస్ బందోబస్తు నడుమ సిబ్బంది, ఈవీఎంలను తరలించారు. కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల పరిధి ఖమ్మం పార్లమెంట్ పరిధిలోకి రావడంతో సిబ్బంది అంతా ఖమ్మం పరిధిలో విధులు నిర్వహిస్తున్నారు. భద్రాచలం, ఇల్లెందు, పినపాక పరిధిలో ఉద్యోగులు మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల అమలు కై చర్చించాలి

**- పోరిక బలరాం నాయక్ కి వినతి పత్రం అందజేత**



**మణుగూరు, మే 12, ప్రజాజ్యోతి:** పార్లమెంటుకు ఎంపికైన మరుక్షణం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హై పవర్ కమిటీ వేతనాల అమలుకై పార్లమెంటులో చర్చించాలని కోరుతూ ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ మహబూ బాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కి ఆదివారం మణు గూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో వినతి పత్రం అందజేసినట్లు ఐ ఎఫ్ టి యు ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 ఏప్రియల్ ఒకటి నుండి దేశ వ్యాప్తంగా బొగ్గు గనులలో పనిచే స్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాల అమలకు ఆదే శాలు ఉన్నప్పటికీ కోల్ ఇండియాలో అమలు అవుతున్నప్పటికీ సింగరే ణిలో ఇప్పటివరకు అమలు కాకపో వటం బాధాకరమన్నారు, పార్లమెం టు ఎన్నికల సందర్భంగా ఆయన ప్రధాన సమస్య పరిష్కారం అవుతుం దేమోనన్న ఆశతో కాంటాక్ట్ కార్మికులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారని అన్నారు. అదేవిధంగా నిర్వాసితులకు న్యాయం చేయాలని మణుగూరు సమీప ఆదివాసి మరి యు గిరిజన గ్రామాల లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం నుండి నిధులు మంజూరు చేసే విధంగా మణుగూరు సమీప గ్రామాల అభివృద్ధికి కూడా కృషి చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు, బలరాం నాయక్ గారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలియజేశారు. ఆదివారం ప్రధాన పార్టీల పార్లమెంటు అభ్యర్థులందరికీ వారు అందుబాటులో లేకపోతే ఆయా పార్టీల ప్రతినిధులకు ఈ మేరకు వినతి పత్రాలు అందజేయనున్నట్లు మంగీలాల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో . గురుమూర్తి యు శివరామకృష్ణ, జి శ్రీనివాస్, టి రాము, కాంతారావు, పాల్గొన్నారు.

# అదుపుతప్పిన పల్లె వెలుగు బస్సు



**బూర్గంపహాడ్, మే 12, ప్రజాజ్యోతి:** ప్రమాదవశాత్తు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు అదుపు తప్పి కాలువలోకి దూసు కు వెళ్లిన సంఘటన ఆదివారం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని సార పాక గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఘట నకు సంబంధించి స్థాని కులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మణుగూరు నుంచి భద్రాచలం వెళుతున్న మణుగూరు డిపోకు చెందిన TS28A 2219 అనే నెంబర్ గల ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు బూర్గంపాడు మండల పరిధిలోని మోతే గ్రామం దాటిన తర్వాత ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించ బోయిన సందర్భంలో బ్రేక్ ఫెయిల్ అయ్యి అదుపుతప్పడంతో ప్రధాన రహదారి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకు వెళ్ళింది. ప్రమాదం జరిగిన సమ యంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. ప్రయాణికులలో 20 మందికి స్వల్ప గాయాలు కాగా సుమా రు పదిమంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. స్థాని కులు స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ప్రస్తు తానికి ఎటువంటి ప్రాణహాని జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న బూర్గం పాడు పోలీ సులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని వివరాల సేకరిస్తున్నారు.

# భద్రాద్రి ఏజెన్సీలో భద్రత కట్టుదిట్టం









**భద్రాచలం, మే 12, ప్రజా జ్యోతి** రాష్ట్రంలో అత్యంత మావోయిస్టు ప్రభావిత భద్రాద్రి ఏజెన్సీలో సోమ వారం జరగనున్న సార్వత్రిక ఎన్ని కల కోసం పోలీసులు కట్టుదిట్ట మైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ-ఛత్తీస్ గఢ్ సరి హద్దు దండకారణ్యంలో ఓ పక్క మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య బీకర యుద్ధం కొనసాగు తున్న వేళ వచ్చిన ఈ ఎన్నిక లను సమర్థంగా నిర్వహించేలా పోలీసులు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఏజెన్సీపై పోలీసులు డేగకన్నేశారు. ఎక్కడిక క్కడ పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేశారు. డివిజన్లోని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో అత్యంత సమస్యాత్మక కేంద్రాలను ఇప్పటికే పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. కొంత కాలంగా దండకారణ్యంలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో మావో యిస్టులు ఎన్నికల వేళ విధ్వంసాలకు తెగబడతారనే నిఘా వర్గాల సమాచారంతో అదనంగా కేంద్ర పారామిలటరీ బలగాలనూ భద్రాచలం ఏజెన్సీకు రప్పించారు. అడవుల్లో ఇప్పటికే కూంబింగ్ సాగిస్తున్నారు. చర్ల మండలంలోని అత్యంత మావో యిస్టు ప్రభావిత గ్రామాలైన ఉంజుపల్లి, తిప్పాపురం, పెద మిడిసిలేరు, చినమిడిసిలేరు లాంటి పోలింగ్ కేంద్రాల వద్ద సీఆర్పీఎఫ్ బలగాలు మోహరిం చాయి. మరోపక్క చుట్టుపక్కల అడవులను గ్రేహౌండ్స్ బలగాలు జల్లెడ పడు తున్నాయి. సరిహద్దు రహదారుల్లో కేంద్ర పారామిలటరీ బలగాలు కాపుకాచి ముమ్మర తనిఖీలు చేపడు తున్నారు. సున్నితమైన ప్రాం తాల్లోని రహదా రులు, కల్వర్టుల వద్ద బాంబ్స్క్వాడ్ బృందాలు నిశిత తనిఖీలు సాగిస్తున్నాయి. సమస్యా త్మక పోలింగ్ కేంద్రాల వద్దా ఇప్పటికే సోదాలు చేపట్టారు. చర్ల నుంచి పూసుగుప్ప, కలివేరు-తిప్పాపురం రహదారులకు ఇరువైపులా కల్టివే టర్లతో మందుపాతరల అన్వే షణ సాగుతుంది. సరిహద్దు పూసుగుప్ప, వద్దిపేట, తిప్పాపురం, చెలిమల, చెన్నాపురం బేస్ క్యాంపు లకు అదనపు బలగాలను మొహరించారు. వరుస ఎన్‌కౌంటర్లతో దద్దరిల్లిపోతున్న ఏజెన్సీ ప్రాంతం లో ఎన్నికల నిర్వహణ ప్రభుత్వానికి కత్తి మీద సాముల మారింది. యే క్షణాన ఏమి జరుగుతుందో తెలియని బిక్కు బిక్కు మంటు గడుపుతున్న ఈ ప్రాంతం ఓటర్లు ఇప్పటికే ఎన్నికలు భహిష్కరించాలంటూ ఓ పక్కా మావోయిస్టులు హెచ్చరికలు చేస్తుంటే స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుం టారా లేధా అనేది చూడాల్సి చూడాల్సి ఉంది.

# పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం



**బూర్గంపహాడ్, మే 12, ప్రజాజ్యోతి:** బూర్గంపాడు మండలంలో పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆరు సెక్టార్లకు గాను 57 పోలింగ్ బూత్లను ఏర్పాటు చేశారు. మండలం మండలంలోని ఆయా గ్రామపంచా యతీలో గల ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా పురుషులు స్త్రీలు ఓటు హక్కునువినియోగించుకోనున్నారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని సౌకర్యాలు పోలింగ్ బూతులు వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 49813 మంది ఓటు హక్కు వినియోగించు కోను న్నారు . ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా గ్రామాల్లో 144 సెక్షన్ అమలు చేసు న్నట్లు ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు సహకరించాలని కోరారు.

# ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలి

**- జూలూరుపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**

**జూలూరుపాడు, మే 12, ప్రజాజ్యోతి** మే 13 సోమవారం పార్లమెంటు ఎన్ని కల సందర్భంగా జూ లూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇం ద్రసే నారెడ్డి స్థానిక మీడి యా ద్వారాస్థానిక మండల ప్రజా ప్రతి నిధులకు, రాజకీయ నాయకులకు, రాజకీయ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ప్రచార కార్యక్రమాలు శనివారం సాయంత్రం 4 గంటల వరకు సమాప్తం అయినవి. కావున ప్రతి ఒక్కరూ ప్రచారాలు ఆపి ఎన్నికల నియమావళి, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నియమనిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మే 13 సోమవారం ఓటింగ్ సమయం ఉదయం 7 నుండి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే ఉం టుందని క్యూలో నిలబడ్డ వారికి అనుమతి ఉంటుందని అదేవిధంగా ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా ఉదయమే నీ ఓటు హక్కును విని యోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రంలో సెల్ ఫోన్లు మరియు మరే ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి లేదు. కావున ఓటర్లందరూ ఇది గమనించి తమ యొక్క వస్తువులను ఇంటి వద్దనే ఉంచి ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాలకు రాగలరనీ ఓటర్లు శాంతియుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని శాంతి భద్రతలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# పార్లమెంట్ ఎన్నికలకు సర్వం సిద్ధం



**టేకులపల్లి, మే 12, ప్రజాజ్యోతి:**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు శనివారం తహసిల్దార్ నాగ భవాని తెలిపారు. మండలలో 44 పోలింగ్ కేంద్రాలలో పూర్తిస్థాయిలో ఎన్నికల సిబ్బంది, ఎన్నికల సామాగ్రి చేరినట్లు పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

## భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్

**భద్రాచలం, మే 12, ప్రజా జ్యోతి**



రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి భద్రాచలం డివిజన్ లో గల 117 పోలింగ్ కేంద్రాలలో భద్రతాపరమైన అన్ని రకాల చర్యలను ఏర్పాటు చేసినట్లు భద్రాచలం ఏ ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ వెల్లడించారు. ఏ ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్ మాట్లాడుతూ... మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది. భద్రాచలం డివిజన్ లో 1300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయటం జరిగిందని, రేపు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరగబోయే ఓటింగ్ లో ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరంలో ఎలాంటి ప్రచార బోర్డులు, లౌడ్ స్పీకర్ లు ఏర్పాటు చేయకూడదు, పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులకు అనుమతి లేదు ప్రజలంతా ఇట్టి విషయాన్ని గమనించ గలరు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఉపేక్షించేదిలేదనీ అన్నారు.. పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాల్లో గానీ, ఓటర్లను ప్రలోభ పెట్టె వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం మరియు ఇతరత్రా వస్తువులను ఎవరైనా పంపిణీ చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి గానీ, సీ-విజిల్ యాప్ ద్వారా గానీ ఫిర్యాదు చేసి సమాచారం అందజేయాలని కోరుచున్నము అని అన్నారు. భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉన్నది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కావున ప్రజా స్వామ్య బద్ధంగా జరిగే పోలింగ్ ప్రక్రీయకు ప్రతి ఒక్కరూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

# భద్రత నడుమ ఎన్నికల సామగ్రి తరలింపు

## ఆర్డీవో దామోదర్ రావు





**భద్రాచలం, మే 12, ప్రజాజ్యోతి.**

భద్రాచలం నియోజకవర్గం లోని పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రిని సెక్టార్లవారీగా సంబంధిత పోలింగ్ స్టేషన్లకు భద్రత నడుమ సిబ్బందిని తరలించడం జరిగిందని 119- భద్రాచలం (ST) నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి/ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. ఆదివారం భద్రాచలం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సామాగ్రి సెక్టర్ల వారీగా పోలీసు బందోబస్తుతో పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమవారం నాడు జరిగే ఎంపీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా మారుమూల మండలాల చర్ల, దుమ్ముగూడెం సెక్టార్లకు సంబంధించిన పోలింగ్ స్టేషన్లకు ప్రత్యేక పోలీస్, సిఆర్పిఎఫ్ బలగాల సెక్యూరిటీతో ముందుగా పంపించడం జరిగిందని అన్నారు. ప్రతి సెక్టార్ రూటులవారీగా పోలింగ్ స్టేషన్లను బట్టి సిబ్బందిని చేరవేయడానికి రె బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, 176 పోలింగ్ స్టేషన్లకు గాను 25 మంది సెక్టర్ అధికారులు, 120 మంది మైక్రో అబ్జర్వర్లు, ప్రతి పోలింగ్ స్టేషన్కు పిఓలు, ఏపీవోలు, ఓపిఓలు మరియు రిజర్వ్గా పోలింగ్ సిబ్బందితో 844 మందిని నియమించడం జరిగిందని అన్నారు. ఎన్నికల విధులకు వెళ్లే పోలింగ్ స్టేషన్లకు ఎండాకాలం ను దృష్టిలో పెట్టుకొని గ్లూకోస్ డిపాకెట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ప్రతి పోలింగ్ స్టేషన్ కు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్లలో కరెంటు, మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, పోలింగ్ స్టేషన్లలో నియమించబడ్డ సిబ్బందికి ముందుగా పోలింగ్ మెటీరియల్ ఇవ్వడం జరిగిందని, వారు సామాగ్రి సరిచూసుకున్న అనంతరం రాజకీయ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడం(స్ట్రాంగ్ రూమ్) సిల్ తీసి ఈవీఎం మిషన్లను పోలింగ్ సిబ్బందికి ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్లో పోలింగ్ సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, సంబంధిత పోలింగ్ సిబ్బంది వారి వారి పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత 13 వ తేదీనాడు జరిగే ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఈరోజు సాయంత్రం వరకు పూర్తి చేసుకోవాలని, 13 వ తేదీ ఉదయం 5:30 గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మార్క్ ఫోల్ నిర్వహించాలని, అనంతరం సెక్టరల్ ఆఫీసర్ల సమక్షంలో ఈవీఎం మిషన్ సిల్ వేసి ఉదయం ఏడు గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, సాయంత్రం పోలింగ్ అయిపోయే సమయంలో ఓటర్లు గనక ఉంటే ప్రత్యేకంగా తయారు చేసిన స్లిప్పులను అందించి ఓటింగ్ ప్రక్రియ అయిపోగానే సామాన్లన్నీ జాగ్రత్తగా తీసుకొని భద్రత నడుమ సెక్టర్ ఆఫీసర్ల సమక్షంలో తిరిగి తీసుకురావాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి ఏ చిన్న సమస్య వచ్చినా సొంతంగా నిర్ణయం తీసుకోవద్దని, ఏ సమస్య ఉన్న సంబంధిత సెక్టరల్ అధికారికి మరియు ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. పోలింగ్ ఏజెంట్ల ద్వారా టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు గురించి సమస్య వస్తే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు. భద్రాచలం నియోజకవర్గం లో పోలింగ్ స్టేషన్లలో సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా లేని దగ్గర ప్రత్యేక యాప్ ద్వారా, ప్రతి రెండు గంటలకు ఒకసారి అన్ని పోలింగ్ స్టేషన్లల నుండి సంబంధిత సెక్టరల్ అధికారులు పురుషులు, స్త్రీలు వేరువేరుగా పోలింగ్ సరళినీ తప్పనిసరిగా ఏఆర్ఓకి తెలియజేయాలని అన్నారు. సెక్టరల్ అధికారుల నుండి మొదలుకొని పి ఓ లు, ఏపీవోలు, ఓపిఓలు మరియు పోలింగ్ స్టేషన్లో వివిధ పనులకు నియమించిన సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉండి పోలింగ్ ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, నయాబ్ తాసిల్దార్ ఎలక్షన్ మహీధర్, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.